టీ-మీడియా

TMEDIA
నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం ఆగస్టు 07, 2026   టీమీడియా మెయిన్ ఎడిషన్   ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## 17 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు




**టి మీడియా , ఆగస్టు 6 , అమరావతి బ్యూరో :**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్నారు. గురువారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం లో అసెంబ్లీ సమావేశాల నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం అనుమతి లేకుండా తీసుకొచ్చిన దిశా పోలీస్ స్టేషన్ల ఉపసంహర ణకు, పాదచారుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్–2026కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది .


# ప్రధాని మోదీ ఫారిన్ టూర్ల ఖర్చు రూ.550 కోట్లు



**● రూ.30 లక్షల కోట్లపైగా ఎఫ్‌డీఐలు రాక!**

**టి మీడియా , ఆగస్టు 6 , ఢిల్లీ బ్యూరో :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ ప్రయాణాల ఖర్చులకు సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ వెల్లడించింది. గతేడాది ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం రూ. 187 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం వెల్లడించింది. 2021 నుంచి విదేశీ ప్రయాణాల కోసం మొత్తంగా సుమారు రూ.550 కోట్లకుపైగా ఖర్చయ్యిందని వివరించింది. ఈ ఏడాది జులై నాటికి మోదీ విదేశీ పర్యటనలకు దాదాపు రూ. 75 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంది. ప్రధాని మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? ఇలా మోదీ విదేశీ పర్యటనలపై రాజ్యసభలో ఎంపీలు అడిగిన ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.గతేడాది ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 26 కోట్లు ఖర్చు పెట్టినట్లు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా చెప్పారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ అమెరికా, చైనా, జపాన్ వంటి దేశాలతో పాటు గల్ఫ్, ఐరోపా, ఆఫ్రికాల్లోని దేశాలను పర్యటించినట్లు వివరించారు. 2021–24 మధ్యలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు దాదాపు 295 కోట్ల రూపాయలు ఖర్చయినట్లు కేంద్రం వెల్లడించింది. విదేశీ పర్యటనల కోసం 2025లో రూ.187 కోట్లు, 2024లో రూ.109 కోట్లు, 2023లో రూ.93 కోట్లు, 2022లో రూ.55 కోట్లు, 2021లో రూ.36 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం వెల్లడించింది.ఈ ఏడాదిలో ఇప్పటివరకు ప్రధాని మోదీ చేపట్టిన విదేశీ పర్యటనల కోసం రూ.74.58 కోట్లు ఖర్చు అయ్యింది. జులై 6 నుంచి మిగతా 2లో

# తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారు




**● ఆగస్టు 15 నుంచి పంపిణీ చేస్తామన్న మంత్రి ఉత్తమ్**

**టి మీడియా , ఆగస్టు 6 , హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలో కొత్త తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

**కార్డులు ఎప్పుడు ఇస్తారు**

ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ ?రెడ్డి తెలిపారు. అర్హులైన పేదలకు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్ వివరించారు.

**1.05 కోట్ల కార్డుల పంపిణీ**

రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1.05 కోట్ల కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని ఉత్తమ్ వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో మిగతా 2లో


# విజయవాడలో ఉద్రిక్తత..



**● టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య ఘర్షణ**

**టి మీడియా , ఆగస్టు 6 , అమరావతి బ్యూరో :**
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి . టీడీపీ, వైసీపీ నాయకులు పరస్పర ఆందోళనలు నిర్వహించడంతో డీఎస్సీలో అవకతవకలు జరిగాయని,సంబంధిత మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ ముత్యాలంపాడులో వైసీపీ దీక్షకు పిలుపునిచ్చింది. వైసీపీ దీక్షకు వ్యతిరేకంగా టీడీపీ నాయకులు నిరసనకు దిగారు. చంద్రబాబు, లోకేష్‌పై దుర్భాషలాడారంటూ వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ శిబిరం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే బొండా ఉమా, ఆయన అనుచరులు వైసీపీకి చెందిన టెంట్లను బలవంతంగా తొలగించారు. విజయవాడ పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితులను చక్కదిద్దారు. కాగా డీఎస్సీ అవకతవకలపై గురువారం నియోజకవర్గాల వారీగా రిలే దీక్షలకు పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు.

## అమెరికా చరిత్రలోనే అతిపెద్ద సుంకాల రీఫండ్



**● రూ.9.5లక్షల కోట్లు వాపస్ ఇచ్చేసిన ట్రంప్**

**టి మీడియా , ఆగస్టు 6 , ఢిల్లీ బ్యూరో :**
అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమలు చేసిన అదనపు టారిఫ్‌లను యూఎస్ సుప్రీంకోర్టు కొట్టేసిన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తోంది. ఇప్పటికే 100 బిలియన్ డాలర్లకు (రూ.9.5 లక్షల కోట్లకుపైగా) పైగా సొమ్మును తిరిగి ఇచ్చినట్లు అమెరికా ప్రభుత్వం తెలిపింది. ఇది అమెరికా చరిత్రలోనే అతిపెద్ద రీఫండ్?గా తెలుస్తోంది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం, అంతర్జాతీయ ఆర్థిక అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ పలు దేశాలపై భారీ దిగుమతి సుంకాలు విధించారు. చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ సహా అనేక దేశాల నుంచి వచ్చే వస్తువులపై అధిక టారిఫ్‌లు అమలు చేశారు. ఈ సుంకాల ద్వారా అమెరికా ప్రభుత్వం మొత్తం 166 బిలియన్ డాలర్ల మేర ఆదాయాన్ని సమీకరించింది. అయితే ట్రంప్ తన అధికార పరిధిని దాటి ఈ టారిఫ్‌లు విధించారని అమెరికా సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో కీలక తీర్పు ఇచ్చింది. అదనపు సుంకాల పేరుతో కంపెనీల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు మేరకు అమెరికా ప్రభుత్వం ఇప్పటి వరకు 100 బిలియన్ డాలర్లకుపైగా దిగుమతిదారులకు రీఫండ్ చేసినట్లు కోర్టు ఫైలింగ్‌లో వెల్లడించింది.

**ప్రతిరోజు వేల కోట్ల ఆదాయం**

ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌ల కారణంగా అమెరికా ఖజానాకు రోజుకు మిగతా 5లో

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

## నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్



**టి మీడియా , ఆగస్టు 6 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చే దిశగా సింగరేణి చరిత్రలో అత్యంత అద్భుతమైన, చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ ప్రజా ప్రభుత్వం రాకతో, పాలకుల చిత్తశుద్ధితో కార్యరూపం దాల్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు డిప్యూటీ సిఎం శుభాకాంక్షలు తెలియజేశారు.

**సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు తరలింపు**

తెలంగాణ రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడమే లక్ష్యంగా, ఒడిశా నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తొలి బొగ్గు రైలు ఇవాళ విజయవంతంగా చేరుకుంది. మిగతా 2లో

# సహోద్యోగినిపై అత్యాచారం కేసు

**● తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన కోర్టు**

**టి మీడియా , ఆగస్టు 6 , ఢిల్లీ బ్యూరో :**
తెహల్కా మ్యాగజైన్ మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు బాంబే హైకోర్టు గోవా బెంచ్‌లో భారీ ఎదురుదెబ్బ తగిలింది. 2013లో తన సహోద్యోగినిపై అత్యాచారం కేసులో ఆయనను న్యాయస్థానం దోషిగా తేల్చింది. 2021లో ట్రయల్ కోర్ట్ తరుణ్ తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టు గోవా బెంచ్‌లో సవాలు చేసింది. ఈ అప్పీల్‌పై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, మిగతా 2లో



## ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు ఆమోదం



**కేబినెట్ కీలక నిర్ణయాలివే**

**టి మీడియా , ఆగస్టు 6 , అమరావతి బ్యూరో :**
రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రాజధాని అమరావతి నిర్మాణంలో వేగం, పారిశ్రామిక మిగతా 2లో

# పాముకాటుతో విద్యార్థి మృతి



**టి మీడియా , ఆగస్టు 6 , నారాయణపేట :** పాఠశాలలో చదువుకుంటూ విద్యార్థి పాము కాటు కు గురై మృతి చెందిన విషాదకర ఘటన నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్( గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న పిచ్చికుంట్ల రంజిత్ (8) తరగతి గదిలో ఉండగా పాము కాటు వేసింది.వెంటనే విద్యార్థినిని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు విద్యార్థికి అత్యవసర చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ రంజిత్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుమారుడు మృతి పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పొదలు తొలగించడం, విషపురుగులు, పాములు ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్నారి మృతి ఘటనపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు సేకరించి, పాఠశాలలో విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భద్రాచలం-వాజేడు రహదారికి మోక్షం కల్పించండి



**● పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలి**

**● ఏపీ ఆర్‌అండ్‌బీ మంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తిలి**

**టి మీడియా , ఆగస్టు 6 , భద్రాచలం:** భద్రాచలం నుంచి వాజేడు వరకు అధ్వాన్నంగా మారిన రహదారికి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు--భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన స్థానికులు మంత్రిని అడ్డుకుని తమ సమస్యలను వివరించారు. గతంలో మీరు ఆర్‌అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని, అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికే మూడు గంటల సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు.ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు, తెలంగాణ ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

# సత్యప్రసాద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**● బొమ్మ రాజేశ్వరరావు ను ఫోన్లో పరామర్శించిన మాజీ ఎంపీ నామ**

**టి మీడియా , ఆగస్టు 6 , ఖమ్మం:** నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు బొమ్మ విద్యా సంస్థల వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నామ బొమ్మ రాజేశ్వరరావు కు ఫోన్ చేసి మాట్లాడి ధైర్యం చెప్పి పరామర్శించారు అలానే సత్యప్రసాద్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. సత్యప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

# తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఏకకాలంలో పంపిణీ చేస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.మరో కీలక మైలురాయిగా నిలుస్తుంది : పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

1,131 కిలోమీటర్ల ప్రయాణంతో సింగరేణికి తొలి రేకు చేరుకుంది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గని నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు తరలింపు ఒక చారిత్రక అవసరం. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో కీలకమైన ఈ థర్మల్ కేంద్రానికి నాణ్యమైన బొగ్గును అందించేందుకు తొలి రైలు రేకు ఏకంగా 1,131 కిలోమీటర్లు ప్రయాణించి 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ–10 (+–10) గ్రేడ్ బొగ్గు తెలంగాణ గడ్డపైకి చేరుకుంది.

**మల్లు భట్టి విక్రమార్క కృషి కీలకం**

నైనీ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావడం వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి కీలకంగా మారాయని సింగరేణి యాజమాన్యం పేర్కొంది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ఈ విజయాన్ని సొంతం చేసుకుందని సింగరేణి ప్రకటించింది. అనుమతుల సాధన కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా రెండు సార్లు ఒడిశా పర్యటనకు వెళ్లారు. 2024 జులైలో తొలిసారిగా ఒడిశా వెళ్లిన ఆయన అక్కడి ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. అడ్డంకులన్నీ తొలగిపోవడంతో 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ప్రారంభించారు.

**ఏడాదికి కోటి టన్నులు**

భట్టి విక్రమార్క చొరవతో ఇవాళ నైనీ నుంచి తొలి బొగ్గు రేకు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరుకుని రాష్ట్ర ఇంధన రంగానికి కొత్త కళను తీసుకొచ్చింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయించింది. ఈ గని రాష్ట్ర విద్యుత్ రంగానికి రాబోయే దశాబ్దాల పాటు వెన్నెముకగా నిలవనుంది. ఈ గని 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యం కలిగి ఉంది. ఏడాదికి కోటి టన్నులు (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో ఈ గని 36 సంవత్సరాలు జీవితకాలం ఉంటుంది.

# నీట్ కోచింగ్ తీసుకుంటున్న

**● హైదరాబాద్ విద్యార్థిని బలవన్మరణం**



**టి మీడియా , ఆగస్టు 6 , కృష్ణా జిల్లా :** కానూరులోని ఓ కళాశాలలో నీట్ శిక్షణ పొందుతున్న హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థిని కళాశాల వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన కంతేటి వైష్ణవి (19)గా గుర్తించారు. వైద్య విద్యలో ప్రవేశం కోసం నిర్వహించే నీట్ పరీక్షకు సిద్ధమవుతూ, కృష్ణా జిల్లాలోని కానూరులో ఉన్న శ్రీ భారతి ఇన్‌స్టిట్యూట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ సెంటర్లో మూడు వారాల క్రితం చేరింది. కళాశాల హాస్టల్‌లోనే ఉంటూ కోచింగ్ తీసుకుంటోంది.
ఇటీవల రెండు రోజుల పాటు ఇంటికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు వచ్చిన వైష్ణవి.. కుటుంబానికి దూరంగా ఉండటం తన వల్ల కావడం లేదని, ఇంత దూరంలో ఉండి చదవడం కష్టంగా ఉందని పలుమార్లు తల్లిదండ్రులకు ఫోన్‌లో తన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఆమె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ధైర్యం చెబుతూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది.
ఈ నెల 4వ తేదీన ఆరోగ్యం బాగోలేదని చెప్పి వైష్ణవి తరగతులకు హాజరుకాకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. రాత్రి సమయంలో గదిలో ఉన్న ఇతర విద్యార్థినులు తిరిగి వచ్చి తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో కళాశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది కిటికీ నుంచి పరిశీలించగా వైష్ణవి ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది.
వెంటనే తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
విద్యార్థిని మృతి వార్త అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కానూరుకు చేరుకున్నారు. చదువు కోసం పంపించిన కుమార్తె విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వైష్ణవి మృతికి గల కారణాలు ఏమిటనే అంశంపై విచారణ కొనసాగుతోంది.

# ఖమ్మం కార్పొరేషన్‌పై ముట్టడి

**● ప్రజాధనం దోపిడీ: బీఆర్ఎస్ ఫైర్**



**టి మీడియా , ఆగస్టు 6 , ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలు, పరిపాలనా వైఫల్యాలపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో గురువారం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. నగరంలోని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్లు, వీధి దీపాలు, పార్కుల నిర్వహణ, అక్రమ నిర్మాణాలు తదితర సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఖమ్మం కార్పొరేషన్ అవినీతికి కేంద్రంగా మారిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో లంచాలు తీసుకుంటూ పట్టుబడిన అధికారుల ఘటన కార్పొరేషన్‌లో అవినీతి తీవ్రతకు నిదర్శనమని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.
కార్పొరేషన్‌లో డీజిల్ వినియోగంలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని, వినియోగంలో లేని వాహనాల పేరుతో డీజిల్ తీసుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రజా సౌకర్యాలను పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకు ప్రజా ఆస్తులను వినియోగిస్తున్నారని ఆరోపించారు.నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని, తాగునీటి సమస్యలు, వీధి దీపాలు వెలగకపోవడం, రోడ్ల దుస్థితి, పార్కుల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఖమ్మం కార్పొరేషన్‌లో జరుగుతున్న అన్ని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే నగర ప్రజలతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ఫారిన్ టూర్ల ఖర్చు రూ.550 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

11 వరకు ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించారు. మే నెలలో ప్రధాని చేపట్టిన ఐదు దేశాల పర్యటనలో భాగంగా నార్వే పర్యటనకు అత్యధికంగా రూ. 17.46 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం తెలిపింది. 2025లో ప్రధాని మోదీ మొత్తంగా 23 దేశాల్లో పర్యటించారు. ఇందులో ఫ్రాన్స్ (రూ.25 కోట్లు), బ్రెజిల్ (రూ.17 కోట్లు), అమెరికా (రూ.16 కోట్లు), సౌదీ అరేబియా (రూ.15 కోట్లు), చైనా (రూ.10 కోట్లు), బ్రిటన్ (రూ.9 కోట్లు) తదితర దేశాల్లో ప్రధాని మోదీ అధికారిక పర్యటనలు చేశారు. ఈ జాబితాలో శ్రీలంక, అర్జెంటీనా, జపాన్, మారిషస్, థాయ్‌లాండ్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, నమీబియా, మాల్దీవులు, భూటాన్, దక్షిణాఫ్రికా, జోర్డాన్, ఒమన్, ఇథియోపియా దేశాలు ఉన్నాయి.
ఇలా వివిధ దేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించడానికి ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశ భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి అత్యున్నత స్థాయి పర్యటనలు దోహదం చేస్తాయని విదేశాంగ శాఖ రాజ్యసభలో చెప్పింది. ఈ పర్యటనల (ఏప్రిల్ 2021–డిసెంబర్ 2025 మధ్య) సందర్భంగా చేసుకున్న అవగాహన ఒప్పందాల్లో భాగంగా సుమారు 381 బిలియన్ డాలర్ల (రూ.30 లక్షల కోట్ల కన్నా ఎక్కువ) విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చినట్లు వివరించింది. 2021 జూలై నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సందర్భంగా 316 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ రాజ్యసభకు తెలిపింది. ఇవి రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధనం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, అంతరిక్ష సహకారం, వంటి అనేక రంగాలకు విస్తరించి ఉన్నాయని చెప్పింది. దీని ప్రకారం, ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమాసియా, ఓషియానియా, అమెరికా ఖండాల్లోని దేశాలతో భారతదేశ ద్వైపాక్షిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, సహకారాన్ని విస్తరించడం ఈ ఒప్పందాల లక్ష్యమని పేర్కొంది.

# ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సాహకాలు తదితర అంశాలు ప్రధాన అజెండాగా ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. అమరావతి నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కొత్త చట్టాలతో పాటు పెండింగ్ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. విద్యా, వైద్య రంగాలు సహా రహదారి భద్రత, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం 30కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది.
పారిశ్రామిక విప్లవం కోసం ఈజ్? ఆఫ్? డూయింగ్? బిజినెస్? యాక్ట్--2026, ఏపీ పీపీపీ పాలసీ–2026 ముసాయిదాలకు ఆమోదం తెలిపారు. పరిపాలనా, చట్టపరమైన సంస్కరణలలో భాగంగా ఏపీ దిశా బిల్లు–2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు–2024లను ఉపసంహరించి కొత్త కఠిన చట్టాలను తీసుకురావాలని నిర్ణయించారు. పారిశ్రామిక వేగానికి బల్క్‌డ్రగ్ పార్క్ కోసం హుడ్కో నుంచి 680 కోట్ల రూపాయల రుణం, ఆక్వా రంగానికి యూనిట్‌కు రూపాయిన్నర విద్యుత్ రాయితీని కొనసాగించనున్నారు. అర్బన్? డెవలప్‌మెంట్? అథారిటీల పునర్వ్యవస్థీకరణతో పాటు మున్సిపల్ భూముల లీజు గడువును 25ఏళ్లకు పైగా పెంచేలా చట్టసవరణలకు ఆమోదం తెలిపారు.
రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా అమరావతి క్వాంటమ్? వ్యాలీ ట్విన్? టవర్స్? పనులను వేయి కోట్ల రూపాయలతో ఎల్? అండ్ టీ సంస్థకు అప్పగించి రుణం సమీకరించేందుకు గ్రీన్? సిగ్నల్? ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు అదనపు డిజైన్ల వ్యయాన్ని 206 కోట్లకు పెంచుతూ సవరించిన అనుమతులు మంజూరు చేశారు. రైతుల యాన్యుటీ చెల్లింపుల కోసం తీసుకున్న 300 కోట్ల రుణానికి, 'అమరావతి ఐ' ప్రాజెక్టు రీ–టెండర్లకు పచ్చజెండా ఊపారు. వైకుంఠపురం ఇనాం భూముల వివాదాన్ని 122 కోట్ల రూపాయల పరిహారంతో శాశ్వతంగా పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ బాధితులకు ఎకరాకు 12 లక్షల 44వేల రూపాయల పరిహారం, విశాఖ వెలంపేట స్లమ్ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
పాదచారుల భద్రతా పాలసీ–2026 అమల్లోకి తెస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాలు– 2027 ఘాట్‌ల అభివృద్ధికి 210 కోట్ల రూపాయలు కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విద్యా వ్యవస్థ విస్తరణలో భాగంగా ఆర్‌వీఎస్, ప్రగతి ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులను మంత్రివర్గం ఆమోదించింది.

# సహోద్యోగినిపై అత్యాచారం కేసు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ అమిత్ జంసాండేకర్‌లతో కూడిన ధర్మాసనం ట్రయల్ కోర్టు తీర్పును రద్దు చేసింది. లైంగిక దాడికి గురైన బాధితురాలి ప్రవర్తనపై దిగువ కోర్టు మూస ధోరణులతో వ్యవహరించిందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. సమాజంలో తండ్రి స్థానంలో ఉండాల్సిన వ్యక్తి చేసిన ఈ నేరానికి కఠిన శిక్ష విధిస్తూ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.
మరోవైపు, 62 ఏళ్ల వయసున్న తాను ఈ కేసులో బాధితుడినేనని, పై కోర్టులో అప్పీల్ చేసుకునేందుకు సమయం ఇవ్వాలని తేజ్‌పాల్ న్యాయమూర్తులను అభ్యర్థించారు. ఈ కేసులో శిక్ష ఖరారుపై మధ్యాహ్నం రెండున్నర గంటలకు కోర్టు నిర్ణయాన్ని వెల్లడించనుంది.

# పారిశ్రామిక విద్యా పర్యటనలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**టి మీడియా , ఆగస్టు 6 ,ఖమ్మం:** విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్, హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ కళాశాల విద్యార్థులు హైదరా బాద్‌లోని ప్రముఖ ఆవిష్కరణ కేంద్రాలైన ఉయ్-హబ్, టి-హబ్, టి-వర్క్స్ లను పారిశ్రామిక విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిపుణులు విద్యార్థులకు స్టార్టప్‌ల స్థాపన, ఇంక్యుబేషన్ ప్రక్రియ, వినూత్న ఆలోచ నలను వ్యాపార అవకాశాలుగా మలచే విధానం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. టి-వర్క్స్ లో అత్యాధునిక ప్రోటోటైపింగ్ సదుపాయాలు, డిజైన్ తయారీ సాంకేతికతలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ ఉయ్-హబ్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాల గురించి తెలుసుకోగా, టి-హబ్‌లో స్టార్టప్‌ల అభివృద్ధి, మెంటరింగ్, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి ఇంక్యుబేషన్ విధానాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన పొందారని తెలిపారు. ఈ పారిశ్రామిక విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూవర్షిప్), పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని పెంపొందిం చుకున్నారని, భవిష్యత్తులో హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు, స్టార్టప్ కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొనేందుకు ఇది ఎంతో దోహ దపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, ఇన్నోవేషన్ సెల్ ఇన్‌ఛార్జ్ పి. అశ్విని, టి.పి.ఒ. డా॥ యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 6,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పెబ్బేరు మున్సిపాలిటీలో , నిర్వహించారుఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు .చైర్మెన్ మట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఆ న్నారు తెలంగాణ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జములమ్మ తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అడుగుజాడల్లో..

**⏭ ప్రజా సేవలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందు కుమార్**

**టీ మీడియా ,ఆగష్టు 06 ,ఆళ్లపల్లి :** ప్రజాల సమస్యలే పరిష్కార మార్గంగా అహర్నిశలు శ్రమిస్తున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి స్ఫూర్తితో ఆళ్లపల్లి మండలంలో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు నుండి ఆళ్లపల్లి వరకు రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గుంతల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి, నాయకులు , కార్యకర్తలు శ్రమదానంతో ఆ గుంతలను పూడ్చివేశారు.ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల ఇందు కుమార్ మాట్లాడుతూ, రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఈ గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



నిరంతరం కష్టపడుతున్నారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో? ఎస్సీ సెల్ మండల కార్యదర్శి కిసరి లాలు?కిసరి సాయిరామ్ ఆత్మకూరి సుశాంత్‌దొడ్డి అఖిల్ పాల్గొని రోడ్డు మరమ్మతు పనుల్లో భాగస్వాములయ్యారు. రహదారిపై గుంతలను పూడ్చి ప్రయాణాన్ని సులభతరం చేసినందుకు స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యాధులకు నివారణే మందు ఉప సర్పంచ్



**టీ మీడియా,ఆగస్టు 06 పెబ్బేరు:** పెబ్బేరు మండలం లోని రంగాపురం గ్రామ ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ మట్లాడుతూ గొర్రెలు మేకలు పట్ల వచ్చే వ్యాధులు ప్రస్తుత సీజన్లో గొర్రెల్లో సోకే నీలి నాలుక వ్యాధి (బ్లూటంగ్) వల్ల కాపర్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణనష్టం నుంచి కాపాడుకోవచ్చని సూచించారు గ్రామంలోనీ గొర్రెలు మేకలకు బ్లూటంగ్ వ్యాక్సినేషన్ చేసి మాట్లాడుతూ పారుడు వ్యాధి ఓ వైరస్ వల్ల ఈ వ్యాది వస్తుందని ఈ వ్యాధి రావడంతో జీవాల్లో జీర్ణ శ్వాస నాడీ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు వంద శాతం సబ్సిడీతో రైతులకు ఉచితంగా ఈ టీకాలు అందజేస్తున్నట్లు తెలిపారు పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దాది శేఖర్ ఉపాధ్యక్షులు ఆటో బీసుపల్లి వార్డు సభ్యులు రవీందర్ సాగర్ దాది మన్యం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి ఎస్సీ సెల్ మండల నాయకులు దారపోగు వెంకటేష్ చిన్న కిష్టన్న పింజరి సర్వర్ మండ్ల నరేష్ పెండెం రాముడు బొంగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**టీ మీడియా ,ఆగస్టు 06, ఆళ్లపల్లి ;** ఆళ్లపల్లి మండలంలోని మైలారం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుస్మిత మాట్లాడుతూ తొలి పాలు మొదటి టీకా నవజాత శిశువుకు పుట్టిన గంటలోనే అందించే తొలి పాలు (ముర్రుపాలు/కొలొస్ట్రమ్) బిడ్డకు మొదటి టీకా లాంటివని, ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని సర్పంచ్ పేర్కొన్నారు.శిశువు పుట్టిన మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత తగిన పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని బాలామృతం, గుడ్లు మొదలైనవి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కరకపల్లి మమత ఈసం బాయమ్మ కొమరం బుచ్చమ్మ చింత లత గోగ్గల లత ఆయా వార్డు సభ్యులు చిన్నారుల తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రహదారి భద్రత మాదక ద్రవ్యాల పై అవగాహణ



**టీ మీడియా, ఆగస్టు 6 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో పెబ్బేరు పట్టణ హెడ్ కానిస్టేబుల్ వేంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై మారక ద్రవ్యాల ప్రభావం లేకుండా గ్రామస్తులు చూడాలనీ అన్నారు గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో గ్రామస్థులకు రహదారి భద్రత హెల్మెట్ వినియోగం ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గంజాయి వంటి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై కూడా చైతన్యం కల్పించారు యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి బాలస్వామి ఏపిఏం మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పిట్ట నాగేంద్రం దారపోగు వెంకటేష్ బెరికి లక్ష్మయ్య పెద్దింటి సంజీవులు ఆస్కని భగవంతు దేవర్ల బుచ్చన్న పోలీస్ సిబ్బంది ప్రదీప్ కుమార్ ఆంజనేయులు కురుమయ్య మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# డిజిటల్ యుగంలో 'సిగ్నల్' చీకట్లు

**టీ మీడియా ,ఆగష్టు 06, ఆళ్లపల్లి ;** నేటి ఆధునిక కాలంలో సెల్ ఫోన్ అనేది మనిషి జీవితంలో అత్యంత నిత్యావసరంగా మారింది. అన్నం, నీళ్ల లేకపోయినా కొంతసమయం ఉండగలరేమో గానీ, చేతిలో ఫోన్ లేకపోతే నిమిషం కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. అయితే ఫోన్ సక్రమంగా పనిచేయడానికి నెట్‌వర్క్ సిగ్నల్ ప్రాధానం.?మండలంలోని మార్కోడు గ్రామపంచాయతీ పరిధిలో జియో , బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ ఉన్నప్పటికీ.. ఆ పంచాయతీ చుట్టుపక్కల ఉన్న బోడయికుంట,కిచనపల్లి , లోడ్డిగూడెం, సంధిబంధం, జకారం, నడిమిగూడెం వంటి పలు గ్రామాల ప్రజలకు సిగ్నల్ సరిగ్గా రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు



ఎత్తైన ప్రాంతాల కోసం వెతుకులాట గ్రామంలో సరైన నెట్‌వర్క్ లేకపోవడంతో, ఫోన్ మాట్లాడటానికి రోడ్లు, ఇళ్ల పైన, ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జియో నెట్‌వర్క్ సిగ్నల్ కవరేజ్ పరిధి తక్కువగా ఉండటం వల్ల సరిగ్గా రావడం లేదు.బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది.పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత నెట్‌వర్క్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి, తమ ప్రాంతాల్లో సరిగ్గా సిగ్నల్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**టీ మీడియా, ఆగస్టు 6, కూసుమంచి:** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని పాలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు మాతృమూర్తి బానోతు లక్ష్మి ఇటీవల మృతి చెందగా, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, సర్పంచ్ బానోతు నాగేశ్వరరావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నాగేశ్వరరావు, ఆయన సోదరులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండారుపల్లి కాంతయ్య కుటుంబాన్ని కూడా మంత్రి పరామర్శించి, తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు జొన్నలగడ్డ రవికుమార్, కోక్యతండా సర్పంచ్ హలావత్ వీరన్న, అగ్రహారం సర్పంచ్ మల్లెల స్వాతి ఉపేందర్, బానోతు కుటుంబ సభ్యులు వాల్య, మంగతాయి, ఇందిరతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి శ్రీనివాస్ రెడ్డి, సామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండ్ల మంగిరెడ్డి, సామిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అద్దంకి చంద్రయ్య, కొత్త పుల్లారెడ్డి, కొత్త విజయ్ పాల్ రెడ్డి, ఎడవెల్లి పుల్లారెడ్డి, ఎడవెల్లి ఉపేందర్ రెడ్డి, బత్తుల ఉప్పయ్య, అద్దంకి కోటయ్య, బానోతు లాలు, బానోతు రమేష్, గోపే పర్శయ్య, జామ సుదర్శన్, దోమల వెంకన్న, తైదల వీరస్వామి, పులగరి బన్నీ (వీరబాబు) తదితరులు పాల్గొన్నారు.


# వర్షాకాలంలో అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**⏭ గుజ్జర్లపూడి రాంబాబు**

**టీ మీడియా , ఆగస్టు 6, కామేపల్లి :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాల కారణంగా పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కలరా, విరోచనాలు వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.చెత్తను నిర్దేశిత చెత్తకుండీల్లోనే వేయాలని, కాచి చల్లార్చిన తాగునీటినే వినియోగించాలని, దోమల నివారణకు దోమతెరలు లేదా ఇతర రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. అలాగే భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, వేడిగా ఉన్న తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు.జ్వరం, దగ్గు, విరోచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని రాంబాబు కోరారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**టీ మీడియా, కామేపల్లి, ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి వేడుకలను కామేపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తలింగాల కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ పోషించిన కీలక పాత్రను, తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన విశిష్ట కృషిని నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల నాయకులు అంతోటి అచ్చయ్య, సామ మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్, అజ్మీరా రాజు, కాట్రాల రాంబాబు, అజ్మీర కుమార్ నాయక్, ఆదూరి ప్రసాద్, కన్నమాల రాంబాబు, పాలెం మధు, గడ్డం వెంకటేశ్వర్లు, చల్లా రమేష్, లింగన్నబోయిన చందు, గూగులోత్ కిషన్ పాల్గొన్నారు. అలాగే జాస్తిపల్లి సర్పంచ్ ధరావత్ నాగమణి, బర్లగూడెం సర్పంచ్ మాలోత్ కిషన్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పచ్చని చేల్లో మహిళా కూలీలతో

**⏭| మంత్రి పొంగులేటి ఆత్మీయ ముచ్చట్లు**

**టీ మీడియా, ఆగస్టు 6,కూసుమంచి ;** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పచ్చని చేల్లో పనిలో నిమగ్నమైన మహిళా కూలీలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.కూసుమంచి మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పర్యటిస్తున్న మంత్రి, గ్రామ శివార్ల మీదుగా లింగారం తండాకు వెళ్తున్న సమయంలో పొలంలో పనిచేస్తున్న మహిళా కూలీలను గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేసి వాహనం నుంచి దిగి నేరుగా వారి వద్దకు వెళ్లారు.హోదాలకు అతీతంగా మహిళా కూలీలతో ఆత్మీయంగా మాట్లాడిన మంత్రి, వారి కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి, అవసరాలు,



ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, గృహాలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

అదేవిధంగా, పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు దేశంలోనే తొలిసారిగా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి మాటలతో మహిళా కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తమలాంటి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందనే నమ్మకం మరింత బలపడిందని పేర్కొన్నారు.

## బోర్ కోసం స్థల పరిశీలన చేసిన బిజెపి నాయకులు



**టీ మీడియా ,ఆగస్టు 6 ,ఆత్మకూరు ;** గుంటూరు జిల్లా ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అడిగిన వెంటనే బోరెవెల్ ని మంజూరు చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి. స్థల పరిశీలన చేసిన ఆత్మకూర్ పట్టణ బీజేపీ శాఖ. వారం రోజులక్రితం ఆత్మకూర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల కోరికమేరకు కళాశాలను సందర్శించిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి . ఆక్కడి నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకోని వీలైనంత త్వరలో బోర్ ఎపిస్తానని మాట ఇచ్చాడు, అందులో భాగంగానే ఈరోజు ఆత్మకూరు బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బోరెవెల్ స్థల పరిశీలన చేయడం జరిగింది. కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం విషయాన్ని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ దృష్టికి తీసుకెళ్తామని, సోమవారం రోజు లక్ష్మీకాంత్ రెడ్డి స్వంత నిధులతో బోర్ వెల్ ఎపిస్తామని పాఠశాల యాజమాన్యానికి , విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో

బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబరు ఆంజనేయులు, బిజెపి జిల్లా నాయకులు,కే ఆనందు ,పట్టణ అధ్యక్షుడు మండ్ల సూరి,మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్,కౌన్సిలర్లు జిందె జ్యోతి,పుల్లరి భరత్,చెట్ల నరేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పుల్లరి రమేష్ చందు,రాఘవేంద్ర రెడ్డి, డాన్స్ మాస్టర్ బాలు కార్యకర్తలు పాల్గొన్నారు

# మార్పు కోసం సిపిఐ పోరాటం

**⏭| భారీ ప్రదర్శన నిర్వహిస్తామని వెల్లడి**

**టీ మీడియా, ఆగస్టు 6 , ఖమ్మం రూరల్ :** దేశం ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజాస్వామ్యం ముప్పులో పడిందని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు ఆరోపించారు.సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర గురువారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో ఎర్రజెండాల రెపరెపలు, డప్పుల మోతలు, నినాదాల మధ్య ప్రారంభమైంది. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో భాగం హేమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, ఫలితంగా ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ అప్పులు గణనీయంగా పెరిగాయని విమర్శించారు. 2014లో దేశ అప్పు రూ.55 లక్షల కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.201 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. దేశం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధరల



నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుతున్నారని ఆరోపించారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ హామీని విస్మరించిందని, నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లు, సాగు చట్టాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే తీసుకువచ్చారని, రైతులకు గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, వీబీజీ--రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై కాల్పులు జరపడం దారుణమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష, నియంతృత్వ ధోరణుల వల్ల ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో పడుతున్నాయని, వాటి పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.సిపిఐ జాతీయ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, యాత్రల ముగింపు అనంతరం సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని భాగం హేమంతరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, మహమ్మద్ సలాం, అజ్మీర రామ్మూర్తి, ఖమ్మం రూరల్ మండల నాయకులు చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, ఉన్నం బంగారం, చెరుకుపల్లి భాస్కర్, బానోతు రామ్‌కోటి, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, పగిళ్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


# ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి




**⏭| జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**టీ మీడియా, ఆగస్టు 6 ,భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన ఉద్యమ మేధావి, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని అన్నారు. ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా జిల్లా పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఇస్లావత్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు పోలీసు సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం




**⏭| తల్లి, కుమారుడు దుర్మరణం..**

**టీ మీడియా, ఖమ్మం రూరల్, ఆగస్టు 6:** ఖమ్మం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై దంసలాపురం సమీపంలోని మున్నేరు వంతెన వద్ద గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి చెందగా, కారు నడుపుతున్న తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు.మృతులను చింతకాని మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన పాపబత్తిని సుజాత (38), ఆమె కుమారుడు పాపబత్తిని పవన్ కుమార్ (17)గా పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన పాపబత్తిని నరసింహారావును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నరసింహారావు తన భార్య, కుమారుడితో కలిసి కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. దంసలాపురం సమీపంలోని మున్నేరు వంతెన వద్దకు చేరుకోగానే, ఎదురుగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న డీసీఎం వాహనాన్ని కారు బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావానికి కారు పూర్తిగా ధ్వంసమైంది.ఈ ప్రమాదంలో సుజాత, పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, నరసింహారావు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**టీ మీడియా,ఆగస్ట్06,సింగరేణి(కారేపల్లి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన ఉద్యమ సిద్ధాంతకర్త,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం సింగరేణి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బి.పద్మావతి,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్‌తో పాటు అధికారులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన విశిష్ట సేవలు,త్యాగాలు,ఉద్యమానికి అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు.తెలంగాణ ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ అందించిన మేధోపరమైన బలం,ప్రజల్లో చైతన్యం నింపిన ఆయన



ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అధికారులు పేర్కొన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మల్లెల రమేష్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాలరావు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రష్యా రిఫైనరీపై డ్రోన్లతో దాడి..

**⏭| కమ్ముకున్న నల్లటి పొగ**

**టి మీడియా , ఆగస్టు 6 , ఢిల్లీ బ్యూరో :** ఉక్రెయిన్ భారీ సంఖ్యలో డ్రోన్లతో రష్యాపై అటాక్ చేసింది. యరోస్లావిల్ సిటీపై జరిగిన దాడిలో ఆయిల్ రిఫైనరీ దెబ్బతిన్నది. ఆ నగరం నుంచి దట్టమైన నల్లటి పొగలు వ్యాపిస్తున్నాయి. తమ నగరంపై అతి పెద్ద అటాక్ జరిగినట్లు గవర్నర్ మైఖస్త్రల్ ఎవ్రేవ్ తెలిపారు. సుమారు 92 డ్రోన్లను ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. రష్యాలో ఉన్న అతిపెద్ద 5 ఆయిల్ రిఫైనరీల్లో ఇదొకటి. మరో వైపు రష్యా చేసిన దాడిలో బాలక్లియా సిటీలో ముగ్గురు మృతిచెందినట్లు ఉక్రెయిన్ తెలిపింది. 12 మంది గాయపడ్డారు. ఉక్రెయిన్ వదిలిన సుమారు 605 డ్రోన్లను రాత్రికి రాత్రే కూల్చినట్లు రష్యా ప్రకటించింది.



అనేక ప్రాంతాలపై డ్రోన్ దాడులు జరిగాయి. మాస్కోతో పాటు నల్ల సముద్ర ప్రాంతంతో పాటు యరస్లావిల్ ఆయిల్ రిఫైనరీపై అటాక్ జరిగింది. ఈ ఆయిల్ రిఫైనరీలో ప్రతి ఏడాది సగటున 15 మిలియన్ల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తారు. యరోస్లావి పట్టణంలో ఉన్న స్లావ్‌నెఫ్ట్–యానోస్ రిఫైనరీగా పిలుస్తారు. ఉక్రెయిన్ బోర్డర్ వందల మైళ్ల దూరంలో ఉంటుంది. 1961లో ఈ రిఫైనరీని నిర్మించారు.

# కారేపల్లి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**● సీపీఎం డిమాండ్**

**టీ మీడియా, ఆగస్టు 6, సింగరేణి (కారేపల్లి), :**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి గ్రామపంచాయతీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఎం వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు.
గురువారం కారేపల్లి సీపీఎం శాఖ సమావేశం సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమావతి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, విద్యుత్ సరఫరా, మంచినీటి వసతి, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సినిమా హాల్, పాత డీబీ సెంటర్, ఇమ్మడి బజార్ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, ప్రమాదాలు సంభవించేలోపు విద్యుత్ శాఖ తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. స్థానికంగా శాశ్వత లైన్‌మ్యాన్ లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, వెంటనే లైన్‌మ్యాన్‌ను



నియమించాలని డిమాండ్ చేశారు.గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మించడంతో పాటు, బస్టాండ్ సెంటర్‌లో నిర్మాణం పూర్తయినప్పటికీ వినియోగంలోకి రాని ప్రజా మరుగుదొడ్లను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.నివాస ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని, దీంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలను సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో ప్రాధాన్యత ఆధారంగా తక్షణమే పరిష్కరించాలని సీపీఎం నాయకులు కోరారు.ఈ సమావేశంలో సీపీఎం శాఖ కార్యదర్శి అన్నారపు కృష్ణతో పాటు నాయకులు ముండ్ల ఏకాంబరం, ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, షేక్ బందేలు, రాయమల్లు, ముక్కా సీతారాములు, మహమ్మద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 06, రామకృష్ణాపూర్;**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో తెలంగాణ సిద్ధాంతకర్త మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతి సందర్భంగా జయశంకర్ చౌరస్తాలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి – రాజా రమేష్ ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన జీవితాన్ని తెలంగాణకి అంకితం చేశారని,తెలంగాణ ఉద్యమంలో ఆయన తుది శ్వాస వరకు పోరాడారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ,సీనియర్ నాయకులు రామిడి కుమార్, కౌన్సిలర్లు జుంజుపల్లి శశి , వెనంక శ్రీనివాస్, బొమ్మ భూమయ్య గౌడ్, కోప్పి రాజశేఖర్, ఆర్నె సంధ్యారాణి, జక్కన బోయిన మంజుల, బబ్బెర స్వర్ణలత, రంగ రాజు మాజీ కౌన్సిలర్లు రెవెల్లి ఓదేలు, జిలకర మహేష్, అనిల్ రావు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాతానిగూడెం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా



**● సత్తి వీరబాబు ఏకగ్రీవ ఎన్నిక**

**టీ మీడియా, ఆగస్టు 6 , కామేపల్లి:**
కామేపల్లి మండల పరిధిలోని సాతాని గూడెం గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు , గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పార్టీ , గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంలో సాతనగూడం కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా సత్తి వీరబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ... నూతన అధ్యక్షుడు పార్టీ బలోపేతానికి, గ్రామాభివృద్ధికి శ్రమించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నాయకులకు, కార్యకర్తలకు సత్తి వీరబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన్యంలో "గంజాయి లిక్విడ్" కలకలం

**● రూ.3.75 కోట్ల విలువైనద ద్రావణం స్వాధీనం**

**టి మీడియా, ఆగస్టు 6, అల్లూరి సీతారామరాజు :**
అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబురిగూడ సమీపంలోని చాపరాయి వద్ద రూ.3.75 కోట్ల విలువైన గంజాయి ద్రావణాన్ని పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు. ఒడిశాలోని చిత్రకూట ప్రాతం నుంచి లిక్విడ్ గంజాయిని కేరళకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ముందస్తు సమాచారం అందింది. ఈ మేరకు చాపరాయి వద్ద పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కేరళకు చెందిన మాథ్యూస్, ఒడిశాకు చెందిన సాలుతో పాటు డుంబురిగూడకు చెందిన ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 30 కిలోల గంజాయి ద్రావణాన్ని స్వాధీనం చేసుకున్నారు.



దీని విలువ బహిరంగ మార్కెట్లో 3 కోట్ల 75 లక్షలు ఉంటుందని నార్కోటిక్స్ అధికారులు తెలిపారు. ఈ కేసులో మరింత మంది అనుమానితులున్నారని వారిని అరెస్టు చేస్తామన్నారు.

# ప్రాణం తీసిన బైక్ ఓవర్ టేక్..

**● విద్యార్థి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**

**టి మీడియా , ఆగస్టు 6 , హైదరాబాద్ బ్యూరో :**
తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను ఓవర్ టేక్ చేయబోయిఓ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఇద్దరు కాలేజ్ స్టూడెంట్స్ బైక్ పై వెళ్తుండగా మరో టూ వీలర్ ను ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో బైక్ అదుపుతప్పి ట్రాన్స్‌ఫార్మర్ స్తంభానికి ఢీకొని ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థికి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే క్షతాగాత్రుడిని హాస్పిటల్ కి తరలించారు.




సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దశ దిన కర్మ కార్యక్రమంలో రాయల, నాగేశ్వరరావు, నూతి

**టి మీడియా, ఆగస్టు 6, బోనకల్:**
ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం నారాయణపురం గ్రామంలో సూర్య దేవర కే.పుల్లమ్మ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు వడ్డే నారాయణ రావు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,వేమిరెడ్డి



శ్రీనివాస రెడ్డి,బాలాజీ నాయక్,మడుపల్లి భాస్కర్,మద్దినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్షలే పరమావధిగా పాలన

**● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**టి మీడియా, ఆగస్టు6,కూసుమంచి :**
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి కూసుమంచి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల పురోగతే లక్ష్యంగా రూ.6.74 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపనలు చేశారు.రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వరమాదారం నుంచి భద్రుతండా వరకు రూ.1.76 కోట్లతో, తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హైలెవెల్ వంతెనకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో చేపట్టనున్న ఆర్అండ్‌బీ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని అనేక అభివృద్ధి పనులు




చేశానని, ఇప్పుడు మంత్రిగా గ్రామంలోని మిగిలిన అన్ని పనులనూ పూర్తి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లింగారం తండాలోనే రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, తండాలో వీధిదీపాల ఏర్పాటును తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలోని ప్రతీ రేషన్ కార్డుదారునికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గృహ నిర్మాణ రంగానికి ప్రాధాన్యమిస్తూ తొలి విడతలో 4.5 లక్షలు, మలి విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌కు మరో లక్ష కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని వెల్లడించారు. కొద్ది రోజుల్లోనే రెండో విడత ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా ప్రారంభిస్తామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా నిధులను ఇప్పటికే జమ చేశామని, వరి కొనుగోళ్లలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో భూ రీ-సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, త్వరలోనే నకిలీ పాస్‌పుస్తకాలను రద్దు చేసి, అర్హులైన ప్రతీ నిజమైన రైతుకూ న్యాయబద్ధమైన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు.

# అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ

**● రూ.731 కోట్లతో ఏఐ, క్వాంటమ్ యూనివర్సిటీ**

**టి మీడియా , ఆగస్టు 6 , అమరావతి బ్యూరో :**
రాజధాని అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ రాబోతోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నీలిట్) తన అడుగులు వేస్తోంది. అమరావతిలో రూ.731.7 కోట్లతో దేశంలోనే తొలి, అత్యాధునిక క్వాంటమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. రాజధానిని దేశానికే 'క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్'గా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో ఇది అతిపెద్ద ముందడుగు కానుంది.
నిడమర్రులో 10 ఎకరాల కేటాయింపు
అమరావతి పరిధిలోని నిడమర్రు వద్ద నీలిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించింది. వాస్తవానికి ఆ సంస్థ మొదట 19 ఎకరాలు కావాలని కోరింది. అయితే మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి 10 ఎకరాలకు ఆమోదం తెలిపింది. ఈ భూమిని 30 ఏళ్ల పాటు లీజుకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి ఈ లీజును మరో 30 ఏళ్లు పొడిగించే వెసులుబాటును కూడా కల్పించింది.

**నీలిట్ ప్రత్యేకత ఏంటి?**

నీలిట్ అనేది పూర్తి స్వయంప్రతిపత్తి గల ప్రతిష్ఠాత్మక కేంద్ర శాస్త్ర సంస్థ. ఇది కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, పరీక్షల నిర్వహణ, సర్టిఫికేషన్ వంటి కార్యక్రమాలను ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. నైపుణ్య శిక్షణలో దీనికి దేశవ్యాప్తంగా మంచి పేరుంది. ఇటీవల నీలిట్‌కు కేంద్ర విద్యాశాఖ 'డీమ్డ్ టు బి యూనివర్సిటీ' హోదా కూడా కల్పించింది.



**సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందం**

అమరావతిలో నిర్మించే నీలిట్ క్యాంపస్ కోసం రూ.731.7 కోట్లను ఖర్చు చేయనున్నారు. సుమారు 5.1 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ భవనాలతో ఈ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తారు. ఫిబ్రవరి 20, 2026 న ఢిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. ఆ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ ప్రభుత్వం, నీలిట్ సంస్థల మధ్య కీలకమైన ఎంఓయూ కుదిరింది.

**అందించే కోర్సులు ఇవే**

నీలిట్ అమరావతి క్యాంపస్‌ను ఒక 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా అభివృద్ధి చేయనున్నారు. క్వాంటమ్, ఏఐ, సెమీ కండక్టర్ టెక్నాలజీల్లో ఇక్కడ అత్యుత్తమ శిక్షణ అందిస్తారు. ఈ క్యాంపస్‌లో పలు అత్యాధునిక కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్ అండ్ సెక్యూరిటీ, ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ, డిప్లొమా కోర్సులు ఆఫర్ చేస్తారు.
సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, చిప్ డిజైన్, వీఎల్ఎస్ఐ, ఏటీఎంపీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్‌లో ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారు.

# అమెరికా చరిత్రలోనే అతిపెద్ద సుంకాల రీఫండ్

(మొదటి పేజీ తరువాయి)
సుమారు రూ.4,538 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు అంచనా. అయితే సుప్రీంకోర్టు తీర్పుతో ఆ సుంకాల చట్టబద్ధత నిలవకపోవడంతో, వసూలు చేసిన మొత్తాన్ని దిగుమతిదారులకు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు తీర్పుతో చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ వంటి ప్రధాన ఆసియా దేశాల నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే సంస్థలకు భారీ ఊరట లభించింది.